RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## తిరుమలలో చిరుతపులి సంచారం



హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 312 | గురువారం | 16 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## అంతు పట్టని ఓటరు నాడి



విజయవాడ, ప్రభాత సూర్యుడు : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిసినా.. ఎవరికి అధికారం అన్నది మాత్రం అంతుచిక్కకుండా ఉంది. పోలింగ్ శాతం మాత్రం భారీగా నమోదయింది. ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు జనం క్యూ కట్టారు. గతంలో ఏఎన్నికల్లో చూడని విధంగా అర్ధరాత్రి దాటేంత వరకూ పోలింగ్ జరిగింది. ఇది ఎవరికి లాభం? ఎవరికి నష్టం అన్నది మాత్రం ఎవరికీ అంతుచిక్కకుండా ఉంది. చివరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఏజెంట్లు కూడా ఆ బూత్ లో తమ వైపు ఓటర్లు మొగ్గు చూపుతున్నారని ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు. ఇందుకు కారణం ఓటర్లందరూ గుంభనంగా ఉండటమే. ఏ నేత 2

## బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల బరిలో తెలంగాణ బిడ్డ



2

ప్రభాతసూర్యుడు హైదరాబాద్ :బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలంగాణ బిడ్డ ఎంపిక య్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నాడు. ఈ మేరకు లేబర్ పార్టీ 'నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్' పార్లమెం టరీ కాండిడేట్‌గా ఆ పార్టీ ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ నియోజ కవర్గం కొత్తగా ఏర్పడింది. ప్రస్తుతం

# అభివృద్ధి అంశాలు లేకుండానే ఎన్నికలు

- మోడీ ఎన్నికల ప్రచార సభలలో రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు
- మోడీ మంచి పాలన అందించడంలో విఫలమయ్యారని ప్రతిపక్షాలు
- మోడీపై వ్యతిరేకంగా తమకు ఓటు వేస్తారని ఎదురు చూస్తున్న ప్రతిపక్షాలు
- పూర్తిగా విలక్షణమైన ప్రస్తుత ఎన్నికలు





హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : 70 శాతం సీట్లకు పైగా స్థానాలకు లోక్‌సభ ఎన్నికలు పూర్తికాగా, ఎన్నికల ప్రచారం గతి తప్పుతున్నట్టు స్పష్టం అవుతుంది.ఎన్నికల్లో ప్రజాతీర్పుపై ఎంతో భరోసాతో ప్రచారం ప్రారంభించిన కీలక నేతలు ఆత్మరక్షణలో పడి తమ రాజకీయ మనుగడ కోసం విలువలకు తిలోదకాలిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. 'ఇండియా' కూటమి ద్వారా నరేంద్ర మోడీ ప్రభంజనాన్ని అడ్డుకోగలననే ధీమాతో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



ఇప్పుడు తమ కుటుంబానికి బలీయమైన రెండు నియోజకవర్గాలలో ఎక్కడినుండి పోటీ చేయాలో తేల్చుకోలేక, చివరకు ఒక చోట నుండి పోటీ చేస్తున్న దృశ్యం కనిపిస్తున్నది. 1980 నుండి గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉండటమే కాకుండా వరుసగా ఐదుసార్లు సోనియా గాంధీని ఎన్నుకున్న రాయబరేలి కేవలం సురక్షిత స్థానం అని మాత్రమే ఎంచుకొన్నట్లు స్పష్టం అవుతుంది. వరుసగా ఐదోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాహుల్ చెల్లెలు ప్రియాంక గాంధీని ఎన్నికల్లో దింపేందుకు ప్రధాని 2

## టీచర్ల ప్రమోషన్ కు టెట్ గండం



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : పార్లమెంటు ఎన్నికల అనంతరం ప్రభుత్వం ప్రమోషన్లు కల్పిస్తుందని ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు టెట్ గండంగా మారింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను అనుసరించి టెట్లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రమోషన్లకు అర్హులు అన్న నిబంధన ఉపాధ్యాయుల పదోన్నతుల ఆశలపై నీళ్లు చల్లిందనడంలో అతిశయోక్తి లేదు. టీచర్ల పదోన్నతి, బదిలీల వ్యవహారం. ఉపాధ్యాయేతర ఉద్యోగులు క్రమంగా పదోన్నతులు పొందుతూ ఉన్నత స్థానాలకు చేరుతు ంటే టీచర్లు మాత్రం కోర్టు కేసుల నేపథ్యంలో, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుదీర్ఘకాలం ఎటువంటి పదోన్నతి లేక ఉన్న కేడర్లోనే పదవీ విరమణ చేస్తుం డడం విచారకరం. పై కేడర్ ప్రమోషన్కు సంబంధించిన అన్ని అర్హతలు 2

## బీజేపీ నేతలకు విషమ పరీక్షే

### కొన్నేళ్లుగా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత




హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణ బీజేపీ నేతలకు ఈ ఎన్నికలు కఠిన పరీక్ష. తెలంగాణ పై పార్టీ అధినాయకత్వం ఎన్నో హోప్స్ పెట్టుకుంది. గత ఎన్నికల్లోనే నాలుగు పార్ల మెంటు నియోజకవ ర్గాల్లో విజయం సాధించింది. గత అసెంబ్లీలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే కమలం పార్టీ గెలిచింది. కానీ ఈసారి అలా కాదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణలో మూడో అతి పెద్ద 2

## ఏపీలో హింసాత్మక ఘటనలపై సీఈసీ ఆగ్రహం




## గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార హోరు

వరంగలల్, ప్రభాత సూర్యుడు : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక లో 52 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఉప ఎన్నికకు 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసం హరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం ముగియడంతో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 2021లో ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 2027 2



# అభివృద్ధి అంశాలు లేకుండానే ఎన్నికలు



మొదటిపేజీ తరువాయి

మోడీ చేస్తున్న 'కుటుంబ రాజకీయాలు' విమర్శలకు భయపడి వెనుకడుగు వేసినట్టు కూడా తెలుస్తున్నది. ఒక వంక ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలలో 'యువరాజు'(రాహుల్ గాంధీ)ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండగా, ఆయన మాత్రం తన సీటు విషయంలో తికమక పడుతున్నట్లు వెల్లడవుతున్నది. ఎందుకంటె రాయబరేలి, అమేథీ సీట్లను గెల్చుకోవడం ద్వారా మాత్రమే ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ తన ఉనికి కాపాడుకోగలదు.వరుసగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అనేక ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్ధకం కాగలదు అనే అంశం ఈ సందర్భంగా పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. లేదా అటువంటి వారి ఉనికి ప్రశ్నార్ధకం కాగలదని హెచ్చరికలను ప్రధాని స్వయంగా ఇచ్చినట్లయింది. ఎన్నికల పొత్తుకోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో జూన్ 4 తర్వాత ఒడిశాలో బిజెడి ఉనికి ప్రశ్నార్ధకం కాగలదని ఈ సందర్భంగా సంకేతం ఇవ్వడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలకు సైతం అటువంటి హెచ్చరికలు వెలువడుతున్నాయి. నేడు జెఎంఎం అధినేత హేమంత్ సొరేన్, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వంటి వారు ఇటువంటి హెచ్చరికలను ఖాతరు చేయకుండా కాంగ్రెస్‌తో పొత్తులు చేసుకున్న కారణంగానే జైళ్లలో గడపాల్సి వస్తుందని మరచిపోలేము. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సైతం అందుకోసమే జైలుకు వెళ్లాల్సి వచ్చిందని స్వయంగా కెసిఆర్ ఆరోపిస్తున్నారు. ఇటువంటి సవాళ్ళను కేజ్రీవాల్, ఉద్ధవ్ థాక్రే, శరద్ పవర్, హేమంత్ సోరెన్, కెసిఆర్ వంటి వారు ధైర్యంగా ఎదుర్కొనే ప్రయత్నం చేస్తున్నారు.మరోవంక ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం పాకిస్తాన్, ముస్లింల చుట్టూ తిరుగుతూ ఉండటం విస్మయం కలిగిస్తోంది. మన సరిహద్దుల్లో ఇంకా రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలను సైతం చేబడుతున్న చైనా గురించి మాట్లాడే ధైర్యం చేయడం లేదు. కానీ రాహుల్ గాంధీ గెలుపొందాలని పాకిస్తాన్ కోరుకుంటుందని అంటూ అక్కడ అధికారం కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్ మంత్రివర్గంలో పని చేసిన ఒకరి మాటలను పట్టుకొని ప్రచారం చేయడం గమనిస్తే తమ ప్రభుత్వ పనితీరు ఆధారంగా మరోసారి గెలుపొందగల నమ్మకం సడలుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. సామ్ పిట్రో, మణిశంకర్ అయ్యర్ వంటి కాలంచెల్లిన నాయకులు ఎన్నికల సమయంలో చేస్తున్న బాధ్యతారహిత వ్యాఖ్యలు పార్టీని ఇరకాటంలో పడవేస్తున్నా బిజెపికి బలమైన ప్రచార ఆయుధాలు సమకూరుస్తున్నా అటువంటి వారిని కట్టడి చేయడంలో రాహుల్ ఓ విధంగా నిస్సహాయంగా కనిపిస్తున్నారు.తనదారి తనదే గాని, మొత్తం పార్టీని తనతో తీసుకెళ్లడంలో మొదటి నుండి విఫలమవుతున్నారు. అందుకనే రాహుల్ నాయకత్వం సామర్థ్యంపై కాంగ్రెస్‌లోనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత్‌కు మాత్రమే కాకుండా అనేక దేశాలకు ఆందోళనకరంగా మారిన చైనా ధోరణులను కట్టడి చేసేందుకు దృఢవైఖరిని అవలంబించలేకపోతున్నాము. ముఖ్యంగా వాణిజ్యలోటు ప్రతి ఏడాది పెరుగుతున్నా తగ్గించే ప్రయత్నం చేయలేకపోయాము. కీలక రంగాలలో చైనా పై ఆధారపడటం జాతీయ భద్రతకు ప్రమాదరకరమనే హెచ్చరికలను పట్టించుకోలేక పోతున్నాం. భారత్ అని బూచిని చూపి పాకిస్తాన్‌లో ఇప్పటి వరకు రాజకీయాలను శాసిస్తూ వస్తున్న సైన్యం ఆధిపత్యానికి గండిపడుతోంది. కానీ భారత్ నాయకత్వం మాత్రం పాకిస్తాన్ బూచి చూపిస్తూ ఇక్కడ తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలలో తమ నాయకత్వంపై ఓ విధమైన 'అసహనం', 'అవిశ్వాసం' వెల్లడి కావడం నేడు భారత రాజకీయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా భావించవచ్చు. బిజెపి అభ్యర్థులలో నాలుగోవంతు మంది ఎన్నికల సమయంలో పార్టీలో చేరినవారే. నిన్నటి వరకు తాము అవినీతిపరులుగా, ప్రజావ్యతిరేకమైన వారుగా విమర్శలు కురిపించిన వారి విజయం కోసం ఇప్పుడు తామెందుకు పని చేయాలనే నిర్లిప్తత ఆ పార్టీ శ్రేణులలో వ్యక్తం అవుతుంది. తమపై దాడులకు తలపడిన వారు కొందరు ఇప్పుడు తమ అభ్యర్థులుగా రావడాన్ని సహింపలేకపోతున్నారు. సుమారు 120 మంది ప్రస్తుత ఎంపిలను, వారిలో పలువురు తిరిగి గెలుపొందే అవకాశం ఉందని అంతర్గత సర్వేలు వెల్లడించినప్పటికీ తిరిగి సీటు ఇవ్వకుండా మార్చడం బిజెపిలో అంతర్గతంగా నాయకత్వం ధోరణుల పట్ల అసహనం వ్యక్తం అవుతుంది. ఇటువంటి ధోరణి కాంగ్రెస్‌తో పాటు పలు ప్రాంతీయ పార్టీలలో సైతం వెల్లడి అవుతుంది. పార్టీతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులు బలమైన పార్టీ నాయకులను కాదని పార్టీ అభ్యర్థులుగా పోటీకి దిగడాన్ని ఆయా పార్టీల శ్రేణులు తమాయించుకోలేకపోతున్నారు. తాము ఆయా పార్టీల జాతీయ నాయకులకు 'ముడుపులు' చెల్లించి తాను సీటు కొన్నానని అర్ధాంతరంగా చివరి నిమిషంలో పార్టీలో చేరి, సీటు కైవసం చేసుకున్న పలువురు అభ్యర్థులు స్థానికంగా ప్రచారం చేసుకొంటూ ఉండటంతో ఆయా పార్టీల నాయకులు తలలుపట్టుకోవలసి వస్తుంది.నాలుగైదు ఏళ్లుగా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ, నిలదొక్కుకొంటూ వస్తుంటే ఇప్పుడు ఎన్నికల సమయంలో పార్టీకి సంబంధం లేని వ్యక్తిని అభ్యర్థిగా తీసుకు రావడం, ఆ అభ్యర్థి ఎన్నికల అనంతరం కనిపించని పరిస్థితి నెలకొనడం ఇప్పుడు పలు చోట్ల, పలు పార్టీలలో జరుగుతుంది. ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా బిజెపి బలహీనపడితే తమ సీట్లు పెంచుకోవాలనే ఎత్తుగడ కాంగ్రెస్‌లో ప్రధానంగా కనిపిస్తున్నది. బిజెపి ప్రచారం అంతా ప్రధాని మోడీ చుట్టూ జరుగుతుంది. 'మోడీ గ్యారంటీ' పేరుతో ప్రచారం చేస్తున్నారు. కేవలం ఆయనకున్న ప్రజాదరణ ఆధారంగానే ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో విజయం పొందే ప్రయత్నం చేస్తున్నారు.అందుకనే అభ్యర్థులు ఎవరైనా సంబంధం లేదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. మోడీ మంచి పాలన అందించడంలో విఫలమయ్యారని, ప్రజల కీలక సమస్యలను పట్టించుకోవడం లేదని భావించేవారు ఆయనకు వ్యతిరేకంగా తమకు ఓటు వేస్తారని ప్రతిపక్షాలు ఎదురు చూస్తున్నాయి. అందుకనే స్వాతంత్ర్యం అనంతరం బహుశా మొదటిసారి ఎటువంటి విధానాలు, అంశాలు ప్రస్తావించకుండా ఓ వ్యక్తి చుట్టూ ఎన్నికలు జరుగుతున్నాయి. గతంలో 1971లో బంగ్లా యుద్ధం, 1984లో ఇందిరా గాంధీ దుర్మరణం అనంతరం జరిగిన ఎన్నికల్లో సైతం ఇటువంటి పరిస్థితులే నెలకొన్నా అప్పుడు భావోద్వేగాలు ఎక్కువ ప్రభావం చూపాయి. ఇపుడు అటువంటి పరిస్థితులు కూడా లేవు. అందుకనే ప్రస్తుత ఎన్నికలు పూర్తిగా విలక్షణమైనవి అని చెప్పవచ్చు.

# బీజేపీ నేతలకు విషమ పరీక్షే

మొదటిపేజీ తరువాయి

పార్టీగా అవతరించింది. కొంచెం కష్టపడితే ఇక్కడ గెలవడం సులువని భావించిన అగ్రనేతలు ఎక్కువ సార్లు పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి అమిత్ షా, కేంద్రమంత్రులందరూ తెలంగాణలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాల కోసం మరో ఇరవై రోజులు వెయిట్ చేయాలి. తెలంగాణలో పదిహేడు పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత అత్యధిక స్థానాలు గెలుచుకునేది తెలంగాణలో మాత్రమేనని నమ్మకం. అందుకే ఇక్కడ నేతలకు గత కొన్నేళ్లుగా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డిని నియమించారు. రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ను ఎంపిక చేశారు. అంతేకాదు ఇంద్రసేనారెడ్డి, దత్తాత్రేయలకు గవర్నర్ గిరీ లభించింది. ఇన్ని పదవులు ఇచ్చింది పార్టీని మరింత బలోపేతం చేయడం కోసమేనన్నది అందరికీ తెలిసిందే. అందుకే ఈసారి ఎక్స్‌పెక్టేషన్స్ తెలంగాణపై ఎక్కువగా ఉన్నాయి. కనీసం ఎనిమిది నుంచి పది స్థానాల్లో గెలవాలన్న లక్ష్యాన్ని నేతలకు నిర్దేశించారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తే రానున్న కాలంలో తెలంగాణ నుంచి మరింత మందికి పదవులు దక్కే అవకాశముందని ఇప్పటికే సంకేతాలు పంపిన కేంద్ర నాయకత్వం పార్టీ నాయకులకు ఎప్పటికప్పుడు స్వీట్ వార్నింగ్ లు ఇస్తూనే ఉంది. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలతో పాటు మరికొన్ని స్థానాలు కమలం ఖాతాలో పడాలని ఈసారి ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువగా టిక్కెట్లు కూడా కేటాయించారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఆర్థికంగా, సామాజికంగా మాత్రమే కాకుండా ఓటు బ్యాంకును పెంచుకునే విధంగా హైదరాబాద్ వంటి నియోజకవర్గంలోనూ ఈసారి విలక్షణమైన వారిని ఎంపిక చేసింది. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూటమిలో కలసినా అక్కడ ఆరు పార్లమెంటు నియోజకవర్గాల్లోనే పోటీకి దిగింది. అక్కడ కంటే తెలంగాణలో ఎక్కువ స్థానాలు గెలవాలన్నది పార్టీ అగ్రనేతల లక్ష్యం. ఎందుకంటే అక్కడ కూటమితో ఉండటంతో గెలిచినా పార్టీ బలోపేతం సాధ్యం కాదు. అందుకే తెలంగాణలో టీడీపీతో కానీ, జనసేనతో కానీ పోటీ చేయకుండా ఒంటరిగానే పోటీకి దిగింది. అదే ఇప్పుడు తెలంగాణ నేతలకు అసలు సమస్యగా మారింది. ఎక్కువ స్థానాలు గెలుచుకోకపోతే మాత్రం ఇక్కడి నేతలను ఖచ్చితంగా పార్టీ నాయకత్వం పక్కన పెడుతుందన్న ప్రచారం జరుగుతుండటంతో అందరిలోనూ అదే టెన్షన్ నెలకొంది.

# టీచర్ల ప్రమోషన్ కు టెట్ గండం




మొదటిపేజీ తరువాయి

ఉన్నప్పటికీ దశాబ్దంపైగా జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్, ఎంఈఓ, డిప్యూటీ ఈవో వంటి తదితర పోస్టులతో పాటు పాఠశాల స్థాయి హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కూడా ప్రమోషన్లు పొందలేకపోవడం శోచనీయం.ఉన్నత పాఠశాలల్లో చాలాచోట్ల హెడ్మాస్టర్ల పోస్టులు ఖాళీగా ఉండి ఇంచార్జీల పాలనలో స్కూల్స్ నడవడం, సబ్జెక్టు టీచర్ల కొరత ఉండడం వల్ల పిల్లలు ఆయా సబ్జెక్టులలో బోధన అందకపోవడం వంటి బోధనాపరమైన సమస్యలతో పాఠశాల విద్య సతమతమవుతున్నది. హైస్కూల్ స్థాయి పోస్టుల వరకు మేనేజ్ మెంట్ వారీగా పదోన్నతులు ఇవ్వడానికి, బదిలీలు నిర్వహించడానికి ప్రభుత్వం అంగీకరించి ప్రక్రియ ప్రారంభించింది. ఎనిమిది సంవత్సరాల తరువాత గత ఏడాది ఆగస్టులో ప్రభుత్వం పదోన్నతులకు షెడ్యూల్ విడుదల చేసింది. జోన్?-1లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ వరకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వం కోర్టు కేసుల మూలంగా జోన్-?2లో పదోన్నతుల ప్రక్రియను నిలిపివేసింది. న్యాయస్థానం నుంచి పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో ప్రభుత్వం ఎన్నికల తదుపరి పదోన్నతులు కల్పిస్తుంది అనుకుంటే ఇప్పుడు టెట్ అడ్డంకిగా మారింది. ఇప్పుడు రిటైర్మెంట్ కు దగ్గరగా ఉండి ఈ వయస్సులో టెట్కు సంసిద్ధులు కావడం సీనియర్లకు అసాధ్యం. పైగా ఇన్నేళ్లుగా ఏదో ఒక సబ్జెక్టుకు పరిమితమై ఆ సబ్జెక్టును బోధిస్తున్నవారు ఇప్పుడు అన్ని సబ్జెక్టులు అధ్యయనం చేయడం వాటిలో జ్ఞాన సముపార్జన చేయడం సాధ్యంకాని పని. ఇప్పుడు అకస్మాత్తుగా ఇంగ్లీషు, సైన్సు, గణితం, సోషల్ సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని వాటిలో పరీక్ష రాయడం ఉత్తీర్ణత చెందడం గగన కుసుమమేనని చెప్పక తప్పదు.నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించే ప్రతివారు టెట్ అర్హత సాధించాలని నిబంధనను 2010లో విధించింది. ఈ నిబంధనను కేవలం ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించేవారికే గాక ఇన్ సర్వీసు టీచర్లకు కూడా వర్తింపజేయడంతో సర్వీస్ టీచర్లకు తిప్పలు తప్పడం లేదు. అయితే అప్పటి మన రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఉత్తర్వుల సంఖ్య.36 ను విడుదల చేస్తూ 2010 కంటే ముందు నియామకం పొందిన టీచర్లకు టెట్ మినహాయింపు ఇస్తున్నట్టు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నది.2015 నుంచి 2023 వరకు విడుదలైన ప్రతి టెట్ నోటిఫికేషన్లో 2010 కంటే ముందు నియామకం పొందిన టీచర్లకు టెట్ మినహాయింపు విషయాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. దానితో సీనియర్ టీచర్లు ఎవరు కూడా టెట్ గురించి ఆలోచించలేదు. ఇటీవల హైకోర్టు టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వ విద్యాశాఖ 2024లో విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్లో మినహాయింపు విషయాన్ని తొలగించింది.అయితే 2010కి ముందు నియామకమైన టీచర్లకు ప్రమోషన్ల కొరకు టెట్ అవసరం లేదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడం కోసంమెరుపు. ఆ తీర్పు నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్.సి.టి.ఈ నుండి అనుమతి తీసుకుని ఇన్ సర్వీస్ టీచర్లలో 2010 కంటే ముందు నియామకం పొందినవారికి టెట్ నుండి మినహాయింపు ఇచ్చి వెంటనే పదోన్నతులు బదిలీలు చేపట్టాలి.ఎస్జీటీ, ఎల్.ఎఫ్.ఎల్ హెచ్‌ఎం రెండు కూడా ఒకే లెవెల్ పోస్టులు కాబట్టి ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం ప్రమోషన్ కు టెట్ అవసరం ఉండదని, అలాగే భాషా పండితులుగా నియామకం పొందిన టీచర్లు పనిచేస్తున్న లెవెల్ హై స్కూల్ స్థాయి కాబట్టి వారికి కూడా టెట్ అవసరం లేదని, స్కూల్ అసిస్టెంట్ లు పనిచేసేది కూడా హై స్కూల్ స్థాయే కాబట్టి వారికి టెట్ ఉత్తీర్ణత అవసరం లేదన్న వాదనలు వినిపిస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో టీచర్లు ఆందోళనకు గురవుతున్నారు.ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. 2010 కంటే ముందు నియామకం పొంది, సీనియారిటీ ఉండి పదవీ విరమణకు చేరువగా ఉన్న టీచర్ల పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి. ఆ దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చొరవ తీసుకుని పదోన్నతులకు ఆటంకాలను తొలగిస్తారని ఉపాధ్యాయ లోకం ఆశగా ఎదురు చూస్తున్నది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార హోరు



మొదటిపేజీ తరువాయి

వరకు ఉంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నాయి. దీంతో ఈ స్థానానికి ఎన్నికల సంఘం ఉప ఎన్నికను నిర్వహిస్తోంది.ఈ పట్టభద్రుల నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ ? ఖమ్మం –నల్లగొండ జిల్లాల్లో విస్తరించి ఉంది. 12 జిల్లాల్లో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో 2,87,007 మంది పురుషులు కాగా, 1,74,794 మంది మహిళలు, ఇతరులు ఉన్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక స్థానానికి నిన్నటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. మొత్తం 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పోటీ చేస్తున్నారు. 2021 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. ఈసారి ఆయన కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బిజెపిలో చాలా కాలం పని చేసిన రాకేష్ రెడ్డి.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లో చేరారు. రాకేష్ రెడ్డిని బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. 2021 ఎన్నికల్లో కూడా బిజెపి తరఫున ప్రేమేందర్ రెడ్డి పోటీ చేశారు. తిరిగి రెండోసారి పోటీపడుతున్న ప్రేమేందర్ రెడ్డి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.వరంగల్ –ఖమ్మం –నల్లగొండ పట్టబదుల స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. 12 జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగే ఈ ఎన్నికలో 4.63 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జూన్ 5న ఓట్ల లెక్కింపు ఉంటుందని, కౌంటింగ్ ప్రక్రియ రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడి మృతి





ఫైల్ ఫోటో

**అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు :** తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గండేటి తేజ (50) గీత కార్మికుడు గత కొన్నాళ్ల క్రితం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని మజీద్పూర్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఇతడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా బుధవారం ఉదయం తాటి చెట్లు ఎక్కేందుకు బాటసింగారం పరిధిలోని దొడ్డ శాంతి కుమార్ వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. అక్కడ తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి కిందపడ్డాడు. తల, మెడ, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య సంతోష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో హింసాత్మక ఘటనలపై సీఈసీ ఆగ్రహం

- బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ – గొడవల్లో పాల్గొన్న వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు





**ప్రభాత సూర్యుడు : న్యూఢిల్లీ :** ఏపీ ఎన్నికల గొడవలను సీఈసీ సీరియస్ గా తీసుకుంది. ఆదేశాలతో బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయ్యింది. పోలింగ్ డే కన్నా.. ఆ తర్వాతే ఎక్కువ హింస జరిగిందనని గుర్తించింది. ఎన్నికల మరుసటి రోజు జరిగిన అల్లర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఏపీలో జరిగిన హింసాకాండలో ముఖ్యంగా నాలుగు ఏరియాలను గుర్తించి..యాక్షన్ తీసుకునేందుకు రెడీ అయ్యింది. ఏపీలో హింసాత్మక ఘటనలను తీవ్రంగా పరిగణించిన కేంద్ర ఎన్నికల సంఘం.. గురువారం ఢిల్లీ వచ్చి వివరణ ఇవ్వాలని సీఎస్ జవహర్రెడ్డి, డీజీపీ హరీష్కుమార్కు ఆదేశించింది. మాచర్ల, తాడిపత్రి, చంద్రగిరి, నరసరావుపేట ఘటనలపై పూర్తి వివరణతో రావాలని సూచించింది. ఎన్నికల అనంతర హింసను ఎందుకు ఆపలేదో వివరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీశ్ కుమార్ గుప్తాలను బుధవారం ఢిల్లీకి పిలిపించినట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో సోమవారం లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరగ్గా, మంగళ, బుధవారాల్లో హింస చెలరేగింది. ముఖ్యంగా తాడిపత్రి, మాచర్ల, చంద్రగిరి, నరసారావుపేటలో వయిలెన్స్ ఎక్కువ జరిగిందని ఈసీ చెప్తోంది. గొడవల్లో పాల్గొన్న వారు ఎవరైనా సరే ఉపేక్షించేదని లేదిన ఏపీ సీఈసీ ముఖేష్ కుమార్ మీనా క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికే నరసారావుపేట, మాచర్లతో ముఖ్యనేతలను హౌజ్ అరెస్ట్ చేసినట్టు చెప్పారు. చంద్రగిరిలో దాదాపు 30మందిని అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. ఎన్నికల రోజు 9 ప్రాంతాల్లో ఈవీఎం మేషీన్లను ధ్వంసం చేసినట్టు గుర్తించారు. సీసీ కెమెరా ఫూటేజ్ ఆధారంగా ఒక్కొక్కరిని గుర్తించి సీవియర్ కేసులు ఫైల్ చేస్తున్నారు. మరో రెండురోజుల్లో అందరిని గుర్తించి జైలుకు పంపిస్తామని చెప్తున్నారు. పల్నాడులో జిల్లావ్యాప్తంగా 144సెక్షన్ విధించారు పోలీసులు. టీడీపీ–వైసీపీ మధ్య గొడవలు మరింత పెరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. దాడులను నివారించేందుకు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. నేతలు పర్యటించకుండా ముందస్తుగా హౌస్ అరెస్ట్లు చేస్తున్నారు.

# అంతు పట్టని ఓటరు నాడి



మొదటిపేజీ తరువాయి

వచ్చినా నవ్వుతో పలుకరిస్తుండటం కూడా అంచనాలకు అందడం లేదు.పోలింగ్ కు వచ్చిన వారిలో అధిక శాతం మంది తమకే ఓటు వేసి ఉంటారని భావించి ఇటు అధికార వైసీపీ కానీ, అటు ప్రతిపక్ష కూటమి నేతలు కూడా ధీమాగానే కనిపిస్తున్నారు. ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా పోలింగ్ జరిగే సమయంలో జనం మూడ్ ను బట్టి ఒక అంచనాకు ఈసారి రాలేకపోతున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించడం విశేషం. ప్రభుత్వంపై ఆగ్రహం ఉంటే ఆ స్థాయిలో అర్ధరాత్రి వరకూ వేచి ఉండి ఓటు వేసేవారా? అని అధికార పార్టీ ప్రశ్నిస్తుంది. ఇది పాజిటివ్ ఓటుగానే తాము భావిస్తామని వైసీపీ ఫంఖా భజాయించి చెబుతుంది. కానీ ఈ ప్రభుత్వం పోతేనే తమ బతులకులు మారతాయని భావించి ఓటర్లు కసితో ఉన్నారని, అందుకే ఎంత సమయమైనా వేచి ఉండి మరీ ఓటు వేసి ఈ ప్రభుత్వాన్ని దించడమే లక్ష్యంగా పెట్టుకుని క్యూ లైన్లలో గంటల తరబడి నిలుచున్నారన్నది కూటమి నేతల వాదన. ప్రాంతాల వారీగా చూసుకుంటే ఈసారి ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, ప్రకాశం, రాయలసీమలో అత్యధిక స్థానాలను సాధించి తీరుతామని చెబుతున్నారు. చివరకు ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా కడపలోనూ తాము ఆశించిన దానికంటే బెటర్ ఫలితాలు సాధిస్తామని చెబుతున్నారు. అందుకే తమలో అంత కాన్ఫిడెన్స్ ఉందని అంటున్నారు అయితే విశ్లేషకులకు కూడా ప్రజల నాడి అందడం లేదు. మహిళలు, వృద్ధులు, యువత అధిక సంఖ్యలో రావడంతో కొంత అటుఇటుగానే ఫలితాలు ఉంటాయని అంచనాలు వినపడుతున్నాయి. ఎవరు గెలిచినా మ్యాజిక్ ఫిగర్ కు బోర్డర్ లోనే ఉంటారన్నది ఎక్కువ మంది విశ్లేషకుల అంచనా. గత ఎన్నికల్లో మాదిరి వన్ సైడ్ ఎన్నికలు మాత్రం ఈసారి జరగలేదన్నది అందరూ అంగీకరించే వాస్తవం. మహిళలు ఎవరివైపు మొగ్గు చూపితే వారిదే అధికారం. అందుకే మహిళ ఓటర్లు సంక్షేమ పథకాలకు ప్రభావితులయి ఓటు వేశారా? లేదా మార్పుకోసం కొంగు బిగించారా? అన్నది మాత్రం అర్థం కాకుండా ఉంటుందన్నారు. ఈసారి ఎన్నికల్లో ఎలక్షనీరింగ్ తో పాటు సోషల్ ఇంజినీరింగ్ కూడా బాగా పనిచేసే ఛాన్స్ ఉందన్నది ఎక్కువ మంది విశ్లేషకులు అందిస్తున్న అభిప్రాయంగా ఉంది. మరి జూన్ 4వ తేదీన గాని ఎవరు విజేత అన్నది తెలియదు.


# బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల బరిలో తెలంగాణ బిడ్డ



మొదటిపేజీ తరువాయి

బ్రిటన్‌లో ఎన్నికల హడావిడి మొదలయింది. రష్యా –ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ –పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలోఈ ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది. కాగా, శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంత రావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు ఉదయ్. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూని వర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పీజీ చేసారు. భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని ముందు గానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనేథింక్–ట్యాంక్‌ను నెలకొల్పా రు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్‌కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకా లంగా ఇంటింటికీ ప్రచారంలో పాల్గొంటూ సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన

# 15 ఏళ్ళ తర్వాత అక్కడ రీ ఎంట్రీ?



ప్రభాత సూర్యుడు : సినిమా : సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోయింది త్రిష. తెలుగు ఇండస్ట్రీలో ఈ బుట్ట బొమ్మకు వచ్చిన క్రేజ్ అంతా ఇంత కాదు. టాలీవుడ్ లో దాదాపుగా అందరి హీరోల సరసన నటించింది. చిరంజీవి - వెంకటేష్ - మహేష్ బాబు - పవన్ కళ్యాణ్ - ఎన్టీఆర్ - బాలకృష్ణ సరసన హీరోయిన్ గా నటించి ప్రేక్షకులను మెప్పించింది. టాలీవుడ్ కు ఈమధ్య దూరంగా ఉంటూ తమిళ్ సినిమాలపై ఫోకస్ చేస్తుంది. త్రిష ఈమధ్య కాలంలో పొన్నియన్ సెల్వన్ తో మంచి హిట్ ను అందుకుంది. అయితే త్రిష ఇప్పుడు బాలీవుడ్ లో రీ ఎంట్రీ ఇస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి.సౌత్ సెలబ్రిటీలు ఇప్పటికే చాలామంది బాలీవుడ్ లోకి అడుగుపెట్టి అలరిస్తున్నారు. అంతేకాకుండా రీసెంట్ గా లేడీ సూపర్ స్టార్ నయనతార బాలీవుడ్ లో అడుగు పెట్టి జవాన్ సినిమాతో సాలిడ్ హిట్ అందుకుంది. అలాగే త్రిష కూడా ఇప్పుడు బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుందని తెలుస్తుంది. త్రిష గతంలో నిజానికి ఓ బాలీవుడ్ సినిమా చేసింది. 2014లో విడుదలైన 'కట్ట మిట్ట' సినిమాలో త్రిష జిల్లా కలెక్టర్ గా పాత్ర పోషించింది. అయితే త్రిష మళ్లీ 15 ఏళ్ల తర్వాత బాలీవుడ్ లో అడుగుపెడుతుంది. త్రిష ఓ స్టార్ హీరో తో రొమాన్స్ చేయనుందని తెలుస్తోంది. ఇక సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సినిమాలో త్రిష నటించనుందని టాక్ వస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక మందన నటిస్తుందని ప్రచారం జరుగుతుంది. అయితే సల్మాన్ ఖాన్ నటిస్తున్న 'సికిందర్' సినిమాలో త్రిష కూడా నటిస్తుందని సమాచారం.

# తల్లి గురించి ఎమోషనల్ అయిన ఐశ్వర్య రాజేష్..!?

ప్రభాత సూర్యుడు : సినిమా : సౌత్ సినీ ఇండస్ట్రీలో హీరోయిన్గా మంచి క్రేజ్ సంపాదించుకున్న నటి ఐశ్వర్య రాజేష్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తన సొంత కష్టంతో హీరోయిన్గా దూసుకుపోతోంది. కేవలం హీరోయిన్ గాని కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న అన్ని పాత్రల్లో నటిస్తోంది ఐశ్వర్య రాజేష్. అయితే ప్రస్తుతం ఈమె తమిళంలో దాదాపుగా 8 కంటే ఎక్కువ సినిమాలు చేస్తోంది. తెలుగులో ఈమె వరల్డ్ ఫేమస్ లవర్ రిపబ్లిక్ వంటి సినిమాల్లో నటించింది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాలో రానాకి జోడిగా నటించే అవకాశం ఈమెకే వచ్చింది. కానీ వచ్చినట్టే వచ్చి అవకాశం చేజారింది. అయితే సౌత్ ని ఇండస్ట్రీలో ఇంతటి మంచి గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య రాజేష్ జీవితం



మొత్తం కన్నీటి విషాదాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే తాజాగా మదర్స్ డే సందర్భంగా ఆమె తన తల్లి గురించి కొన్ని విషాదకరమైన సంఘటనలను ఆమె అభిమానులతో పంచుకుంది. తన తల్లి అనుభవించిన కష్టాలను గురించి గుర్తుచేసుకొని బాధపడింది. తన తండ్రి అతి మంచితనం వల్లే తన కుటుంబం మొత్తం పాడైపోయింది అని ఆమె ఎమోషనల్ అయ్యింది. నాన్న మరణించాక అప్పుల భారం అమ్మ పై పడింది. అమ్మ నన్ను, అన్నలని పోషించడానికి నానా కష్టాలు అనుభవించింది. ఇక అప్పులు ఎలా తీరుస్తుంది. అందుకే ఉన్న ఒక్క ఫ్లాట్ అమ్మేసి అప్పులు తీర్చింది. అన్నలిద్దరూ చదువుకుని ప్రయోజకులు కాబోతున్నారు. అమ్మ అన్నలిద్దరిపై చాలా ఆశలే పెట్టుకుంది. కానీ అత్యంత దురదృష్ట క్రమంగా ఐశ్వర్య రాజేష్ బ్రదర్స్ ప్రమాదంలో మరణించారు. దీనితో ఫ్యామిలీ దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళింది అని ఐశ్వర్య రాజేష్ ఆ విషాదాన్ని గుర్తు చేసుకుంది.

# 'సరిపోదా శనివారం' కోసం భారీ సెట్..?

ప్రభాత సూర్యుడు : సినిమా : నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం వివేక్ఆత్రేయ దర్శకత్వంలో రూపొందుతున్న సరిపోదా శనివారం అని పవర్ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ లో హీరో గా నటిస్తున్న విషయం మనకు తెలిసిందే.ఈ మూవీ లో ప్రియాంక అరుల్ మోహన్ , నాని కి జోడిగా నటిస్తూ ఉండగా ... నటుడు మరియు దర్శకుడు అయినటువంటి ఎస్ జె సూర్య ఈ మూవీ లో విలన్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ మూవీ ని ఆగస్టు 29 వ తేదీన విడుదల చేయనున్నట్లు చాలా రోజుల క్రితమే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.ఈ చిత్ర విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ మూవీ బృందం వారు ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ను శరవేగంగా పూర్తి చేస్తూ వస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ మూవీ కి సంబంధించిన ఆల్మోస్ట్ షూటింగ్ కంప్లీట్ అయింది. కేవలం క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమా యొక్క క్లైమాక్స్ సన్నివేశాన్ని చాలా గ్రాండ్ గా తెరకెక్కించబోతున్నట్లు




తెలుస్తోంది.అందుకోసం తాజాగా ఈ మూవీ బృందం వారు హైదరాబాద్ లో భారీ ఖర్చుతో ఓ పెద్ద సెట్ ను వేసినట్లు దాంట్లోనే ఈ మూవీ యొక్క క్లైమాక్స్ సన్నివేశాలను మేకర్స్ చిత్రీకరించబోతున్నారు తెలుస్తోంది. ఇక ఇప్పటికే నాని , వివేక్ఆత్రేయ కాంబోలో అంటే సుందరానికి అనే మూవీ రూపొందింది. ఈ మూవీ కమర్షియల్ విజయాన్ని అందుకోకపోయినప్పటికీ ఈ సినిమాలోని నాని నటనకు ఈ మూవీ ని తెరకెక్కించిన విధానానికి ఆత్రేయ కు ప్రేక్షకుల నుండి , విమర్శకుల నుండి మంచి ప్రశంసలు దక్కాయి.

# అలియాభట్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



ప్రభాత సూర్యుడు : సినిమా : బాలీవుడ్ బ్యూటీ 'అలియా భట్'.. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోయిన్స్ లో ఈమె కూడా ఒకరు. అంతేకాకుండా.. అతి తక్కువ సమయంలోనే అలియఅ తన నటనతో మంచి క్రేజ్ ను సంపాదించుకుంది.ఇక స్ట్?ర్ హీరో రణబీర్ ను ప్రేమించి పెళ్లాడిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత బిడ్డకు జన్మనివ్వడంతో సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. కాగా, ఈ మధ్యనే ఈ అమ్మాడు సినిమాల్లో బిజీ బిజీ అవుతున?్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. షూటింగ్స్ నుంచి ఏ చిన్న గ్యాప్ దొరికిన అలియా.. తన భర్త కూతురితో సమయాన?్ని గడిపేస్తుంటుంది.ఇక సినీ బ్యాగ్రౌండ్ ఉన్న ఫ్యామిలి నుంచి వచ్చినా కూడా తనకంటూ సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇకపోతే.. రణబీర్ ను పెళ్లి చేసుకున్న తర్వాత ఈ అమ్మడు ఆచి తూచి సినిమాలు చేస్తుంది. ఇక రణబీర్ మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. కాగా, వీరిద్దరికి రాహా అనే కూతురు ఉన్న విషయం తెలిసిందే. తాజాగా అలియా భట్ తన కూతురు గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, తాను చేసిన తప్పు తన కూతురిని చేయనివ్వనని అలియా భట్ తెలిపింది. ఈ సందర్భంగా అలియా భట్ మాట్లాడుతూ.. 'హాలీవుడ్ సినిమా హార్ట్ ఆఫ్ స్టోన్ షూటింగ్ కోసం నేను లండన్లో ఉన్నాను. నా తల్లి దండ్రులను వదిలి ఉండటం చాలా కష్టంగా అనిపించింది. నాకు మూడు రోజులు నిద్రపోలేదు. నేను మంచి కూతురిని కాదనే ఫీలింగ్ కలిగింది. ఇక నా కూతురిని మాత్రం 20 ఏళ్ల వరకు ఇల్లు వదిలి వేరే చోట సెటిల్ చేయనివ్వనని అలియా చెప్పుకొచ్చింది.ఎందుకంటే.. నేను ఇంటి నుంచి వెళ్లేటప్పటికి నాకు 23 ఏళ్లు. షూటింగ్ కారణంగా ఇంటికి దూరంగా ఉన్నాను.

# నాకు ఆ అలవాటు ఉంది..

ప్రభాత సూర్యుడు, సినిమా : తమన్నా ప్రస్తుతం తెలుగులోలు తగ్గించింది. బాలీవుడ్ మీద ఈ అమ్మడు ఎక్కవ ఫోకస్ పెట్టింది. బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ లు, వెబ్ సిరీస్ లు చేస్తూ అలరిస్తుంది.టాలీవుడ్ లో ఒకానొక టైంలో ఈ చిన్నదిస స్టార్ హీరోయిన్ గా రాణించింది.తమన్నా ప్రస్తుతం తెలుగులోలు తగ్గించింది. బాలీవుడ్ మీద ఈ అమ్మడు ఎక్కవ ఫోకస్ పెట్టింది. బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ లు, వెబ్ సిరీస్ లు చేస్తూ అలరిస్తుంది. టాలీవుడ్ లో ఒకానొక టైంలో ఈ చిన్నదిస స్టార్ హీరోయిన్ గా రాణించింది.త్వరలోనే ఈ చిన్నది పెళ్లి పీటలు ఎక్కనుందని తెలుస్తోంది. ఈ ముద్దుగుమ్మ విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. ఈ ఇద్దరూ చాలా కాలంగా ప్రేమలో తేలిపోతున్నారు. త్వరలోనే పెళ్లితో ఒక్కటి కానున్నారు.ఇదిలా ఉంటే తమన్నా గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. కానీ ఈ మిల్కీ బ్యూటీకి ఓ వింత అలవాటు ఉందన్న



విషయం మాత్రం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ విషయం తెల్సిస్తే నిజంగా షాక్ అవుతారు.రాత్రి ఎనిమిది తర్వాత ఈ చిన్నది ఇల్లు దాటి బాయటకు రాదంట. అవును ఎనిమిది గంటల తర్వాత నైట్ ఎక్కడికి వెళ్లడం కానీ.. ఏదైనా పని చేయడం లాంటివి చెయ్యడంట తమన్నా. అది అంత మంచిది కాదు అని అంటుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు అందరు హీరోలతో నటించిన తమన్నా ఇప్పుడు బాలీవుడ్, కోలీవుడ్ లో లు చేస్తుంది. ఇటీవలే బాక్ అనే తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ అంతగా ఆకట్టుకోలేకపోయింది.


PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215